

ఎంపీడీఓ కార్యాలయంలో వినతిపత్రం అందజేస్తున్న భువనగిరి మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మన్నె శ్రీధర్, నాయకులు

అర్హులకు కొత్త పెన్షన్‌ను వెంటనే అందించాలి

బొమ్మలరామారం, అక్టోబర్16 : అర్హులైన ప్రతి ఒక్కరికీ పెన్షన్‌ను వెంటనే అందించాలని భువనగిరి మార్కెట్ కమిటీ డైరెక్టర్ మన్నె శ్రీధర్ అన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీ మేరకు వృద్ధులకు రూ.4వేలు, వికలాంగులకు రూ.6వేలు ఇవ్వాలని కోరుతూ బుధవారం ఎంపీడీఓ కార్యాలయ సూపరింటెండెంట్ జ్ఞాన ప్రకాశ్‌రెడ్డికి బీఆర్ఎస్ నేతలతో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి పది నెలలు గడుస్తున్నా కొత్త పెన్షన్ మంజూరు చేయకపోవడం దారుణమని అన్నారు. నూతన పింఛన్లు ఇవ్వకపోతే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మరో ఉద్యమానికి సిద్ధమవుతామని తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కూర వెంకటేశ్,బీఆర్ఎస్ మండల నాయకులు సందగళ్ళ పెద్దులు, అన్నారు గణేశ్,పాండునాయక్ తదితరులు పాల్గొన్నారు.

పూసల సహకార సంఘం నూతన కమిటీ

నూతనంగా ఎన్నికైన ప్రతినిధులతో నాయకులు

భూదాన్ పోచంపల్లి అక్టోబర్ 16 : మున్సిపల్ పరిధిలోని రేవనపల్లిలో శ్రీరామ పూసల సహకార సంఘం నూతన కమిటీని రాష్ట్ర పూసల సంఘం ఆర్గనైజర్ సెక్రటరీ పన్నీరు గంగాధర్, జిల్లా అధ్యక్షుడు బత్తుల సింహాద్రి ఆధ్వర్యంలో బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడిగా చేని భాస్కర్, గౌరవ అధ్యక్షుడిగా చిన్నంశెట్టి కృష్ణయ్య, ఉపాధ్యక్షులుగా చిన్నంశెట్టి పద్మ, చేని ధనలక్ష్మి, ప్రధాన కార్యదర్శి పన్నీరు రాజు, కోశాధికారిగా చేని అనిల్ కుమార్, గౌరవ సలహాదారులుగా చేని శ్రీరాములు, చేని గంగాధర్, చిన్నంశెట్టి వీరస్వామి తదితరులు ఎన్నికయ్యారు.

మంచి నీటి సరఫరాలో జాగ్రత్తలు పాటించాలి

మాట్లాడుతున్న మండల ప్రత్యేక అధికారి జ్యోతికుమార్

బొమ్మలరామారం, అక్టోబర్16 : వాటర్‌మెన్‌లు మంచినీటి సరఫరాలో తగు జాగ్రత్తలు పాటించాలని మండల ప్రత్యేక అధికారి జ్యోతి కుమార్ అన్నారు. ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం మిషన్ భగీరథ శాఖ, జల్‌జీవన్ మిషన్ ద్వారా మండలంలోని 34 గ్రామ పంచాయతీల వాటర్‌మెన్‌లు, మంచి నీటి సహాయకులకు స్కిల్ బేస్డ్ ట్రైనింగ్‌లో భాగంగా మొదటి రోజు వాటర్ క్వాలిటీపై శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రాజా త్రివిక్రమ్, డీఈఈ ప్రశాంత్‌కుమార్, ఏఈఈలు శిల్పి, సుప్రియ, ఆర్పీలు రాజన్న, లలిత, మంచినీటి సహాయకులు పాల్గొన్నారు.

బీబీనగర్ : నీటి సరఫరాపై గ్రామీణ నీటి సరఫరా సహాయకులు అవగాహన కలిగి ఉండాలని ఎంపీడీఓ వై. శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఎంపీడీఓ కార్యాలయంలో గ్రామీణ నీటి సరఫరా సహాయకులకు మిషన్ భగీరథ, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారుల ఆధ్వర్యంలో మొదటి రోజు సింగిల్ ఫేస్, త్రీ ఫేస్ మోటర్లపై శిక్షణ నిర్వహించారు. మిషన్ భగీరథ, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు ఎన్. బాలమని, ఆర్.అరుణ, పి.రవికిరణ్, బి.స్వాతి, ఎంపీఓ మాజిద్, సూపరింటెండెంట్ హరి శివ కుమార్ పాల్గొన్నారు.

బీబీనగర్ : శిక్షణ సమావేశంలో పాల్గొన్న అధికారులు

BEFORE THE HON'BLE TELANGANA COOPERATIVE TRIBUNAL AT HYDERABAD
CTA 18 of 2024

BETWEEN:
Kancharla Ashok Reddy, S/o. Kancharla Ramakrishna Reddy ...Appellant

AND

1. The Commissioner of Cooperation & Registrar of Cooperative Societies, Hyderabad, Telangana.
2. The Deputy Registrar / District Cooperative Officer, Yadadri Bhuvanagiri District, Telangana.
3. The Nagarjuna Farmers Service Cooperative Society Ltd., Mothkur Village and Mandal & 9 ors. ...Respondents

To
Sri Akula Venkateswara Rao, S/o. AkulaYadaiah, Director, The Nagarjuna Farmers Service Cooperative Society Ltd., Mothkur, R/o. Dacharam Village, Mothkur Mandal, Yadadri Bhuvanagiri District, Telangana.

Please take notice that the Appellant herein filed C.T.A.No. 18 of 2024 on file of Telangana State Cooperative Tribunal, Hyderabad against the notice RC.No. 495/2024-C, Dated 12-06-2024 passed by the Deputy Registrar/DCO in which you are one of the Respondents. The matter has been posted to 25-10-2024 for your appearance.

Kindly cause appearance in C.T.A No.18 of 2024 before the Hon'ble Telangana State Cooperative Tribunal, Hyderabad either in person or through an advocate at 10:30 am on 25-10-2024, failing which the matter will be determined in your absence.

//BY ORDER//
LOHIT SANNAPANENI, PRABHU CV,
Advocates
Address: Flat 401, Highness Maurya, 8-2-601/P 7 & 10, Road No. 10, Banjara Hills, Hyderbad-500 034,
Mail: Prabhu.chintala@outlook.com

అలరించిన అన్నమాచార్య సంకీర్తనలు

నల్లగొండ రూరల్,అక్టోబర్ 16: అన్నమాచార్య ప్రచార సమితి ఆధ్వర్యంలో బుధవారం రాత్రి జిల్లా కేంద్రంలోని రామగిరి సీతారామచంద్రస్వామి ఆలయ ఆవరణంలో 514వ అన్నమాచార్య సంకీర్తన నిర్వహించారు. ఈ సందర్భంగా రాపోలు రమణమ్మ ఆలపించిన సంకీర్తనలు సంగీత ప్రియులను అలరించాయి. సంకీర్తనలు ఆలపించిన రమణమ్మను నిత్య యోగా సాధకులు ఘనంగా సత్కరించారు. కీబోర్డు ఎం.లక్ష్మీనారాయణరావు, తబల జయప్రకాశ్, రిథమ్స్ కె.భిక్షం, వ్యాఖ్యానం శ్రీనివాస్ చేయగా కార్యక్రమంలో పురుశోత్త మాచార్యులు, రాపోలు వెంకటేశ్వర్లు, రుత్విక పాల్గొన్నారు.

అన్నమాచార్య సంకీర్తనలు ఆలపిస్తున్న రమణమ్మ

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ NAMASTHE TELANGANA CLASSIFIEDS

PLOT FOR SALE
★గజం: 2,500/- నార్కెట్‌పల్లి దగ్గర గేటెడ్ కమ్యూనిటీ వెంచర్‌లో స్విమ్మింగ్ పూల్, కాటేజీ, 30 పండ్ల మొక్కలు, 30 ఎర్రచందనం మొక్కలతో 5 & 10 గుంటల ప్లాట్స్ అమ్మబడును. దసరా ఆఫర్ 10 గ్రా. గోల్డ్ కలదు. 6304222202.
NT-338782

ఫైనాన్స్ కావలెను
★Finance కావలెను: నల్గొండ జిల్లా, మిర్యాలగూడ మండలం వద్ద 4 ఎకరాల 27 గుంటల వ్యవసాయ భూమిపై ఫైనాన్స్ కావలెను. ల్యాండ్ మార్ట్‌గేజ్ చేయబడును. 8341350089 / 8978645313.
NT-331786

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/- ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available Minimum 4 Lines, Extra Line - Extra Amount 5% GST అదనం
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.
నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777636
మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777196 | తుంగతుర్తి : 9182777638

'స్పెషల్' బాదుడు

- స్పెషల్ బస్సుల పేరిట ప్రయాణికుల జేబుకు చిల్లు
- ప్రయాణికులతో వాగ్వాదం చేయొద్దని సిబ్బందికి సూచన

తిరుగు ప్రయాణంలోనూ ఆర్టీసీ అదనపు చార్జీ వసూలు

సూర్యాపేట అర్బన్, అక్టోబర్ 16 : పండుగల నేపథ్యంలో ప్రైవేటు బస్సుల్లో అధిక చార్జీలు వసూలు చేసి దోచుకోవడం చూస్తూనే ఉన్నాం. కానీ ఆర్టీసీలో కూడా స్పెషల్ బస్సుల పేరుతో అదనపు చార్జీలు వసూలు చేయాలని ఉన్నతాధికారుల నుంచి మౌలిక ఆదేశాలు జారీ ఆయ్యాయి. హైదరాబాద్ నుంచి విజయవాడ రూట్‌లో తిరుగుతున్న బస్సులకు స్పెషల్ బోర్డులు ఏర్పాటు చేసి రూ.200కు అదనంగా మరో రూ.70 వసూలు చేయాలని సిబ్బందికి అధికారులు ఆదేశాలు జారీ చేశారు. దీంతో హైదరాబాద్ నుంచి కోదాడ వరకు వెళ్లే ప్రయాణికులపై రూ.30 నుంచి రూ.80 వరకు అధిక భారం పడుతున్నది. పండుగ ముగిసి 3 రోజులు అవుతున్నా.. స్పెషల్ బస్సుల పేరుతో వసూళ్లు చేస్తూనే ఉన్నారు. దీంతో సాధారణ ప్రయాణికులు సైతం ఇబ్బందులు పడుతున్నారు. ఉన్నతాధికారులు స్పందించి స్పెషల్ చార్జీలను తగ్గించాలని డిమాండ్ చేస్తున్నారు.

వసూలు చేస్తున్న అధిక చార్జీలివే..

	సాధారణ చార్జి	పెరిగినది
నార్కట్ పల్లి	130	160
సూర్యాపేట(ఎక్స్ ప్రెస్)	200	270
నకిరేకల్	160	200
కోదాడ	240	310

ప్రతి బస్సుకు స్పెషల్ బోర్డు

సూర్యాపేట, కోదాడ డిపో నుంచి హైదరాబాద్ వెళ్లిన బస్సులకు తిరుగు ప్రయాణంలో కూడా స్పెషల్ బోర్డు ఏర్పాటు చేయాలని, టికెట్ ధరపై ప్రయాణించే దూరాన్ని బట్టి 0.25 అధికంగా వసూలు చేయాలని ఆర్టీసీ సిబ్బందికి అధికారులు సూచించారు. రద్దీ ఎక్కువగా ఉండడంతో హైదరాబాద్ ఎల్‌బీ నగర్ చౌరస్తాలో బయల్దేరే ప్రతి బస్సుకు స్పెషల్ బోర్డు ఏర్పాటు చేసి అధిక చార్జీ వసూలు చేస్తున్నారు. తిరుగు ప్రయాణంలో కూడా అదనపు భారం పడుతుండడంతో ప్రయాణికులు లబోదిబోమంటున్నారు.

తిరుగు ప్రయాణంలోనూ..

తిరుగు ప్రయాణంలో బుధవారం కూడా అధిక చార్జీ వసూలు చేశారు. ఎక్స్‌ప్రెస్ స్పెషల్ బస్సుల్లో మహిళలకు ఉచితం అంటూనే.. పురుషుల నుంచి అధిక చార్జీ వసూలు చేస్తుండడంతో మహిళలు సైతం విస్మయం వ్యక్తం చేస్తున్నారు. అయితే అధిక చార్జీలు వసూలు చేస్తున్నప్పుడు ప్రయాణికుడు ప్రశ్నిస్తే వారితో వాగ్వాదానికి దిగొద్దని ఆర్టీసీ ఉన్నతాధికారులు సిబ్బందికి సూచించడం కొసమెరుపు.



బుధవారం సూర్యాపేట నుంచి హైదరాబాద్‌కు రూ.270 వసూలు చేసిన టికెట్

రామన్నపేట విద్యుత్ ఏడీఈ, ఏఈ బాధ్యతల స్వీకరణ

ఏడీఈ కట్ట శ్రీకాంత్‌ను సన్మానిస్తున్న విద్యుత్ ఉద్యోగులు

రామన్నపేట, అక్టోబర్ 16 : రామన్నపేట సబ్ డివిజన్ కార్యాలయంలో నూతనంగా ఏడీఈగా కట్ట శ్రీకాంత్, రామన్నపేట సెక్షన్ ఏఈగా కోటేశ్వర్ రావు బుధవారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ, మెరుగైన విద్యుత్ అందించేందుకు, వినియోగ దారుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. అనంతరం వివిధ యూనియన్ల నాయకులు వారిని కలిసి శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు అల్లె రమేశ్, గంగుల సోమేశ్వర్ రెడ్డి, చింతపల్లి సూర్యనారాయణ, ముత్యాల భిక్షపతి, నర్సింహ, లక్ష్మీనర్సింహ, వెంకటేశ్వర్లు, నటరాజ్, సైదులు, చాంద్, అశోక్, కృష్ణ వేణు, శ్రీనివాస్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

బండారు ప్రకాశ్‌రెడ్డి కాంగ్రెస్ నుంచి సస్పెన్షన్

భూదాన్ పోచంపల్లి, అక్టోబర్ 16 : పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న బండారు ప్రకాశ్‌రెడ్డిని కాంగ్రెస్ నుంచి సస్పెండ్ చేస్తున్నామని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు భారత లవకుమార్ బుధవారం విలేకరులకు తెలిపారు. ప్రకాశ్‌రెడ్డి పోచంపల్లి మున్సిపాలిటీకి సంబంధం లేకుండా, ఇతర వ్యక్తులను ప్రోత్సహిస్తున్నారని, ఎమ్మెల్యే నిర్ణయాలకు వ్యతిరేకంగా గ్రూప్ రాజకీయాలు చేస్తున్నారని చెప్పారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

- బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగిడి మానోహర్ రెడ్డి

సమావేశంలో మాట్లాడుతూన్న బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగిడి మానోహర్ రెడ్డి

సంస్థాన్ నారాయణపురం, అక్టోబర్16 : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగిడి మానోహర్ రెడ్డి ఆ పార్టీ కార్యకర్తలకు సూచించారు. మండల కేంద్రంలో నిర్వహిస్తున్న బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు సుర్వి రాజు, నాయకులు బచ్చన బోయిన దేవేందర్, భాస్కర్ నరసింహ, జక్కర్తి భిక్షం, సుధాకర్, గిరిబాబు, బీరప్ప పాల్గొన్నారు.

ఉపాధి కల్పన సేవలను సద్వినియోగం చేసుకోవాలి

కరపత్రాలను అవిష్కరిస్తున్న ఇండియన్ రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ లక్ష్మీనర్సింహారెడ్డి

మోత్కూరు, అక్టోబర్ 16 : గ్రామీణ ప్రాంతాల్లో పేద నిరుద్యోగ యువతీయువకులకు ఉపాధి కల్పన కోసం అందించే సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ జి.లక్ష్మీనర్సింహారెడ్డి అన్నారు. మోత్కూరులో ఓ కార్పొరేట్ వైద్యశాల స్థానిక స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో కలిసి బుధవారం నిర్వహించిన అవగాహన సమావేశంలో మాట్లాడారు. అర్హులైన యువతీయువకులకు తాము ఎంచుకున్న వృత్తిలో ఆరు నెలల పాటు శిక్షణ తోపాటు ఉచిత భోజనం అందిస్తామన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ డి.నాగరాజు, నిర్వాహకులు ఎం.శంకర్, అరవిందరాయుడు, సతీశ్ చారి, మధు పాల్గొన్నారు.

నేతన్నలను ఆదుకోవడమే చేయూత ధేయ్యం

మహేశ్వరం రాధమ్మ కుటుంబానికి బియ్యం బ్యాగ్స్ అందజేస్తున్న చేయూత సభ్యులు

ఆలేరు టౌన్, అక్టోబర్ 16 : నేతన్నలను ఆదుకోవడమే చేయూత ధేయ్యమని చేయూత సభ్యులు చింతకింది మురహరి, చిక్క శ్రవణ్ అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని శివాలయం వీధికి చెందిన మహేశ్వరం రాధమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. వారి కుటుంబాన్ని పద్మశాలీ చేయూత సభ్యులు పరామర్శించి 50కేజీల బియ్యం అందజేశారు. సీహెచ్ వెంకటయ్య, వంగరి శివకుమార్, సీహెచ్ వెంకటేశ్, గజ్జల రమేశ్, బేతి బాల రాజు, ఎన్నం సోమరాజు, ఎలగందు దయాకర్, బాలరాజు, బోగ సంతోష్, ఉప్పల్లయ్య పాల్గొన్నారు.

మహాత్మా గాంధీ గ్లోబల్ పీస్ అవార్డుకు బండి రాజుల శంకర్

అవార్డుకు ఎంపికైన బండి రాజుల శంకర్

ఆలేరు టౌన్, అక్టోబర్ 16 : ఆలేరు పట్టణానికి చెందిన శ్రీ రామకృష్ణ విద్యాలయం ప్రధానాచార్యులు బండిరాజుల శంకర్‌ను మహాత్మాగాంధీ గ్లోబల్ పీస్ అవార్డు-2024కు ఎంపిక చేసినట్లు తెలంగాణ సిటిజెన్స్ కౌన్సిల్ అధ్యక్షుడు ఎం.రాజ్ నారాయణ్ తెలిపారు. ప్రతి సంవత్సరం కౌన్సిల్ ఆధ్వర్యంలోని సెలెక్షన్ కమిటీ విద్యారంగంలో సేవ చేస్తున్న విద్యావేత్తలను ఎంపిక చేసి ఈ అవార్డు ప్రదానం చేస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 22న హైదరాబాద్ సారస్వత పరిషత్తులో జరుగనున్న మహాత్మా గాంధీ జయంతి ముగింపు ఉత్సవాల్లో ఈ అవార్డు ప్రదానం జరుగుతుందని చెప్పారు.

గ్రూప్ తగాదాలు వీడకపోతే పార్టీ మనుగడ కష్టం

- బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు తడక వెంకటేశ్వర్లు

భూదాన్‌పోచంపల్లి, అక్టోబర్ 16 : కాంగ్రెస్‌లో గ్రూప్ తగాదాలు వీడకపోతే పార్టీ మనుగడ కష్టమని బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు తడక వెంకటేశ్వర్లు అన్నారు. పట్టణ కేంద్రంలో బుధవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. క్షేత్రస్థాయిలో జరుగుతున్న గ్రూపు రాజకీయాలను అధిష్టానం పట్టించుకోకపోతే భవిష్యత్తులో సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుందని, తన రాజీనామా నాయకులకు కనువిప్పు కలిగిస్తుందని తన వ్యక్తిగత కారణాలవల్ల రాజీనామా చేశానని, పదవి రావాలని ఆశ లేదని, అదృష్టం ఉంటే భగవంతుని దయవల్ల వస్తే సంతోషమని చెప్పారు. 30 సంవత్సరాలుగా కాంగ్రెస్ కార్యకర్తగా పనిచేశానని, రాజకీయాలకతీతంగా ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేశానని తెలిపారు. కాంగ్రెస్ పార్టీని వదిలేది లేదని స్పష్టం చేశారు. తన రాజీనామాకు సంఘీభావం తెలుపుతూ రాజీనామా చేసిన నాయకులందరూ వారి రాజీనామాలను వెనక్కి తీసుకోవాలని కోరారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు భారత లవకుమార్, పోచంపల్లి బ్యాంక్ చైర్మన్ తడక రమేశ్, కౌన్సిలర్ బోగ భానుమతీవిష్ణు, మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మెరుగు శశికళ, చేనేత కార్మిక సంఘం అధ్యక్షుడు అంకం పాండు, నాయకులు కొయ్యడ శ్రీనివాస్, సంచార జాతి మందుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు చెన్నబత్తిని బుడ్డ యాదగిరి, నాయకులు కుక్క కుమార్, కట్కూరి పాండు, హరిశంకర్, బిజిలి కుమార్, జింకల జయసూర్య, కీర్తి సంజీవ, పాలాది యాదగిరి, తాటి నరసింహ, బోగ నరసింహ తదితరులు పాల్గొన్నారు.

కొత్తగూడెం పంచాయతీ కార్యదర్శి మృతి

ఎండీ రఫీ

సంస్థాన్ నారాయణపురం, అక్టోబర్16 : మండంలోని కొత్తగూడెం గ్రామ పంచాయతీ కార్యదర్శి ఎండీ రఫీ బుధవారం అనారోగ్యంతో మృతి చెందారు. ఆయనకు భార్య, మూడు నెలల కుమారుడు ఉన్నారు. రఫీ మృతి చెందడంతో తోటి పంచాయతీ కార్యదర్శులు, గ్రామస్తులు సంతాపం వ్యక్తం చేశారు.

33 కేవీ విద్యుత్ వైర్లల్లో మంటలు

యాదగిరిగుట్ట: వంగపల్లిలో విద్యుత్ వైర్లలో చెలరేగుతున్న మంటలు

యాదగిరిగుట్ట, అక్టోబర్16 : మండలంలోని వంగపల్లి గ్రామం పీఏసీఎస్ కార్యాలయం వద్ద పెద్దకందుకూరు ప్రీమియర్ ఎక్స్‌ప్లోజివ్ కంపెనీకి విద్యుత్ సరఫరా చేసే వైర్లకు చెట్లు అడ్డుగా మారడంతో మంటలు చెలరేగుతున్నాయి. చెట్లు ఉండటంతో వైర్లు ఒకదానికొకటి తాకిడి ఏర్పడి మంటలు రావడంతో అక్కడే నివసించే గ్రామస్తులు భయాందోళనకు గురవుతున్నారు. కొద్దిరోజులుగా మంటల వస్తున్నాయని విద్యుత్ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా స్పందించడం లేదన్నారు. విద్యుత్ అధికారులు ఇప్పటికైనా చెట్లను తొలగించి విద్యుత్ వైర్ల నుంచి మంటలు రాకుండా చూడాలని వేడుకుంటున్నారు.

స్వర్ణగిరీశుడికి అష్టదళ పాద పద్మారాధన సేవ

బంగారు పద్మ పుష్పాలతో అష్టదళ పాద పద్మారాధన సేవను నిర్వహిస్తున్న అర్చకులు

యాదాద్రి భువనగిరి, అక్టోబర్ 16 (నమస్తే తెలంగాణ) : స్వర్ణగిరి వేంకటేశ్వర స్వామివారికి బుధవారం ప్రాతఃకాలంలో సుప్రభాత సేవను ఘనంగా నిర్వహించారు. స్వామివారికి నిత్యారాధనల్లో భాగంగా సువర్ణబిందె తీర్థాన్ని బంగారపు బావి నుంచి తీసుకొచ్చారు. ఆ తర్వాత స్వామివారిని పరిమళభరిత పుష్పమాలలతో శోభాయమానంగా అలంకరించి సహస్ర నామార్చన సేవను ఘనంగా నిర్వహించారు. అనంతరం సుదర్శన నారసింహ హవనాన్ని నిర్వహించారు. స్వామివారికి 108 బంగారు పద్మపుష్పాలతో అష్టదళ పాద పద్మారాధన సేవ నిర్వహించారు. అనంతరం పద్మావతి గోదాదేవి సమేత వేంకటేశ్వర స్వామి నిత్యకల్యాణాన్ని వైభవం జరిపించారు. సాయంత్రం స్వామివారిని మాడవీధుల్లో శోభాయమానంగా ఊరేగిస్తూ తిరు వీధి సేవను ఘనంగా నిర్వహించారు. అనంతరం స్వామి అమ్మవార్లు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్ర దీపాల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు. స్వామివారిని పలువురు భక్తులు దర్శించుకున్నారు. అన్నప్రసాద వితరణలో భాగంగా సుమారు 4500 మందికి పైగా భక్తులు నిత్యాన్నప్రసాదాన్ని స్వీకరించినట్లు ఆలయ ప్రతినిధులు తెలిపారు.

విద్యార్థులకు స్టేషనరీ అందజేత

చౌటుప్పల్ రూరల్, అక్టోబర్ 16 : చౌటుప్పల్ మండలంలోని జైకేసారం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు బుధవారం గ్రామ పరిధిలోని ఎస్ఆర్ ప్రైవేట్ పరిశ్రమ ప్రతినిధులు పాఠ్యపుస్తకాలు, స్టేషనరీ సామగ్రిని అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, రమాదేవి, జయశ్రీ, మాజీ ఉపసర్పంచ్ యమున, సుభాషిణి పాల్గొన్నారు.

పేద విద్యార్థులకు ఆర్థిక సాయం

ఆర్థిక సహాయం అందజేస్తున్న ఎస్‌కే చాంద్

రామన్నపేట, అక్టోబర్ 16 : పట్టణ కేంద్రంలోని ఉర్దూ మీడియం పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న పేద బాలికలకు హంస ఫౌండేషన్ జిల్లా అధ్యక్షుడు, బీఆర్‌పార్టీ మాజీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్‌కే చాంద్ ఆర్థిక సాయం చేశారు. పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి దాతలు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

యువకుడి ఆత్మహత్య

నరేష్ ఫైల్‌ఫోటో

ఆత్మకూరు(ఎం), అక్టోబర్ 16 : మండల కేంద్రానికి చెందిన మెరుగు నరేశ్(19) బుధవారం ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబ సభ్యులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఆత్మకూరు(ఎం)కు చెందిన మెరుగు కృష్ణ చిన్న కుమారుడైన నరేశ్ భువనగిరిలోని ఓ ప్రైవేటు కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. అనారోగ్యంతో విరక్తి చెంది ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకుని మృతి చెందినట్లు తెలిపారు. మృతుడి తండ్రి కృష్ణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని విచారణ చేస్తున్నట్లు సీఐ సోలోమన్ రాజు తెలిపారు.

పెద్ద ఎత్తున ధాన్యం రాక

- ప్లాస్టిక్ బస్తాల్లో తూకం వేయం : హమాలీలు

తిరుమలగిరి మార్కెట్‌కు భారీగా వచ్చిన ధాన్యం

తిరుమలగిరి, అక్టోబర్ 16 : మండల వ్యవసాయ మార్కెట్‌కు బుధవారం 13 వేల బస్తాల ధాన్యం వచ్చింది. ఈ క్రమంలో తెల్ల బస్తాల్లో తూకం వేయమని, తట్టు బస్తాల్లోనే వేస్తామని హమాలీలు పట్టుపట్టడంతో ఉదయం జరుగాల్సిన ధాన్యం టెండర్లు మధ్యాహ్నం 3 గంటల వరకు జరుగక పోవడంతో రైతులు ఒకింత ఆందోళన పడ్డారు. కమీషన్ దారులు తెల్లబస్తాల్లోనే కాంటా వేయాలని, హమాలీలు తట్టుబస్తాల్లోనే వేస్తామని ఇలా.. ఇరువురి మధ్య కాసేపు వాగ్వాదం జరిగింది. తాసీల్దార్ హరిప్రసాద్, మార్కెట్ కార్యదర్శి శ్రీధర్, ఎస్ఐ సురేశ్ కలుగజేసుకొని కమీషన్ దారులకు, హమాలీలకు సర్ది చెప్పడంతో సమస్య సద్దు మణిగింది. అనంతరం కాంటాలు కొనసాగాయి.

నేటి నుంచి లతీఫుల్లా షా ఖాద్రి ఉర్సు

ఉర్సుకు ముస్తాబైన దర్గా ప్రాంగణం

రామగిరి, అక్టోబర్ 16: నల్లగొండ జిల్లా కేంద్రంలోని గడియారం సెంటర్ సమీపంలో ఉన్న లతీఫుల్లా షా ఖాద్రి దర్గాలో ప్రతి సంవత్సరం నిర్వహించే ఉర్సు గురువారం నుంచి ప్రారంభం కానుంది. అధికారికంగా ఐదు రోజులే అయినప్పటికీ అనధికారికంగా నెల రోజుల పాటు సాగే ఉత్సవాలకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుంచి ప్రజలు కులమతాలకు అతీతంగా హాజరు కానున్నారు. ఉత్సవాలకు ఉత్సవ కమిటీ, జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు. రంగు రంగుల విద్యుత్ దీపాలతో దర్గాను, పరిసర ప్రాంతాలను అలంకరించారు. గుట్ట కింద దుకాణాలు వెలిశాయి.

గంధం ఊరేగింపుతో ప్రారంభం

గురువారం గంధం ఊరేగింపుతో ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. గడియారం సెంటర్ సమీపంలోని మదీనా మసీదులో ప్రత్యేక ప్రార్థనల అనంతరం సాయంత్రం 5.30 గంటలకు గంధం ఊరేగింపు ప్రారంభిస్తారు. ఊరేగింపు పట్టణ ప్రధాన వీధుల గుండా దర్గా మెట్ల వరకు చేరుకున్న అనంతరం ముస్లిం మత పెద్దలు, దర్గా ముతవల్లీలు గంధాన్ని గుట్టపైకి తీసుకెళ్లి దర్గాలో ఉంచుతారు. రాష్ట్ర రోడ్లు భవనాలశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, జిల్లా కలెక్టర్, ఎస్పీతో పాటు ప్రజాప్రతినిధులు గంధం కార్యక్రమంలో పాల్గొననున్నారు. ఉర్సులో భాగంగా ఈ నెల 19వ తేదీ రాత్రి ఖవ